epaper.samayamdaily.net
APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 96 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 28 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని నరేంద్రమోదీ
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు

భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు.

4



## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

4

# నేటి నుంచే మహాజాతర



మేడారంలో మొదలైన జాతర సందడి



- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- రేపు గద్దెనెక్కనున్న సమ్మక్క
- జనసంద్రంగా మేడారం పరిసరాలు
- జాతర నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు

> ప్రపంచంలోనే రెండో అతిపెద్దదిగా ప్రసిద్ధిగాంచిన ఆదివాసీ కోయ గిరిజన మేడారం మహాజాతరకు సర్వం సిద్ధమైంది. నేటి నుంచి శనివారం వరకు నాలుగు రోజులపాటు ఆదివాసీ కోయగిరిజన సమాజం తమ ఇలవేల్పులైన సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించేందుకు మేడారం పయనం అవుతున్నది. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు మేడారం గద్దెల ప్రాంగణంలో ప్రతిష్ఠించడంతో మహాజాతర ప్రారంభానికి అంకురార్పణ జరుగుతుంది.

**ములుగు, జనవరి 27 :** రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు.. మళల్ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు.

మిగతా 2 లో




# మున్సిపోల్ నగారా

- ఫిబ్రవరి 11న పోలింగ్... 12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ .. అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ.. 30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన.. ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు.

4



## ముగ్గురు మంత్రుల భేటీ డిప్యూటీ సీఎం క్లారిటీ

ఇదేక్కడి విచిత్రం.. డిప్యూటీ సీఎంతో మాట్లాడకూడదా?

- కావాలనే సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- పార్టీలో చీలికలు తెచ్చేందుకు తప్పుడు రాతలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం

- గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి

2



## దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

నేనే విద్యాశాఖ మంత్రినైతే.. వాటిని మూయించేస్తా

విద్య వ్యాపారం కావద్దు

మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



వివరాలు 3లో



## సింగరేణి స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కేటీఆర్ బృందం

3

## ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలి

మౌత్ టు మౌత్ ప్రచారం కొనసాగించాలి

- గుజరాత్ తరహా వరుస గెలుపును సాధించాలి
- వచ్చే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో ఓట్లు పెరగాలే తప్ప తగ్గరాదు
- పార్టీలో అంతా యువకులే ఎక్కువగా ఉండడం సంతోషం
- జనసేన, బిజెపి నేతలను కలుపుకుంటూ పోవాలి
- పార్లమెంటరీ కమిటీల భేటీలో నేతలకు చంద్రబాబు

5





## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి 27:** మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్, కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 27:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భక్తులందరికీ మేడారం జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను కొలుస్తూ భక్తులు ప్రతీ రెండేళ్లకొకసారి ఎంతో వైభవోపేతంగా జరుపుకునే అతిపెద్ద ఉత్సవం మన మేడారం జాతర' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే జాతర ఈ జాతర అని కొనియాడారు. సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తికి, త్యాగనిరతికి ప్రతీక ఈ సమ్మక్క సారలమ్మ మహా జాతర అని తెలియజేశారు. తెలంగాణతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే 'తెలంగాణ కుంభమేళా' మేడారం జాతర అని కేటీఆర్ అభివర్ణించారు. సమ్మక్క, సారలమ్మ తల్లుల దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం

**గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి**



**హైదరాబాద్, జనవరి 27:** టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్అవుట్ అంటూ అవమానించారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి రవీందర్ రావుతోపాటు వెళ్లి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతల్లో దేశపతి శ్రీనివాస్, మండలి డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నవీన్‌రెడ్డి ఉన్నారు.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

**ఫిబ్రవరి 11న పోలింగ్...12 అవసరమైతే రీపోలింగ్**

**ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి**

**16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక**

**నేటినుంచే నామినేషన్ల స్వీకరణ.. 30 వరకు గడువు**

**31న నామినేషన్ల పరిశీలన.. ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ**

**వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని**



**హైదరాబాద్, జనవరి 27:** మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంఅవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# నేటి నుంచే మేడారం జాతర

మొదటి పేజీ తరువాయి

రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9–10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం



చేరుకుంటారు. గద్దెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

**రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు**

**కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**

**పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, జనవరి 27:** తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ముగ్గురు మంత్రుల భేటీ.. డిప్యూటీ సీఎం క్లారిటీ

**ఇదేక్కడి విచిత్రం.. డిప్యూటీ సీఎంతో మాట్లాడకూడదా?**

**కావాలనే సోషల్ మీడియాలో దుష్ప్రచారం**

**పార్టీలో చీలికలు తెచ్చేందుకు తప్పుడు రాతలు**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జనవరి 27:** ప్రజాభవన్‌లో సోమవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో ముగ్గురు మంత్రుల భేటీ.. తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు జరిగిన ఈ భేటీ ఆసక్తికరంగా మారింది. లోక్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ నేరుగా ప్రజాభవన్‌కు వెళ్లారు. అనంతరం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం, మంత్రులు పలు అంశాలపై కీలక చర్చ నిర్వహించారు. అయితే.. సీఎం విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు .. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ముగ్గురు మంత్రుల భేటీపై పలు ఊహాగానాలు మొదలయ్యాయి.. ఈ నేపథ్యంలో మంత్రులతో భేటీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం కేంద్రమైన మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు రానున్న క్రమంలో మంత్రులతో సమావేశమైనట్లు ఎన్నికల నిర్వహణ బాధ్యతలపై చర్చించినట్లు చెప్పారు. కరీంనగర్ మంత్రులతోనే సమావేశం కావడం పై ఆయన విశ్లేషణ ఇచ్చారు. మంత్రులు భేటీ కావడం సాధారణ విషయమని.. అనవసరమైన రాద్ధాంతం అవసరం లేదంటూ పేర్కొంటున్నారు. అయితే మంత్రులు తనతో భేటీ కావడం సాధారణ విషయమని స్పష్టం చేశారు భట్టి విక్రమార్క. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుబాటులో లేరు కాబట్టే.. మంత్రులు తనతో పలు అంశాలపై చర్చించారని చెప్పారు. తనతో పాటు సీఎం, మంత్రులంతా సమష్టిగా పని చేస్తున్నామని భట్టి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అందుబాటులో లేరు కాబట్టి పాలన విషయం పై మంత్రులతో చర్చించకూడదా ? ఇది ఎక్కడ విచిత్రం కొన్ని పత్రికలు సోషల్ మీడియాలో కావాలనే కాంగ్రెస్ పార్టీలో చీలికలు తేవాలని తప్పుడు రాతలు రాస్తూ దుష్ప్రచారం చేస్తున్నారు. వారి పప్పులు ఇక్కడ ఉడకవన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి సమస్య పై మంత్రులు శ్రీధర్ బాబు ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ తో భేటీ అయినట్లు తెలిపారు. కొన్ని పత్రికలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి లేకుండా డిప్యూటీ సీఎంతో మంత్రులు సమావేశం కావడం పై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మాపై బురద జల్లాలని చూస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీతో పట్టం కట్టారన్నారు. ప్రజలు మమ్మల్ని అభిమానిస్తున్నారు ఆదరిస్తున్నారు ఆశీర్వదిస్తున్నారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొంది విజయఢంకా మోగిస్తామన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అభివృద్ధి అనే పదం ప్రజలు వినలేదు చూడలేదని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరాయి. నగరాల్లో పట్టణాల్లో పాలనకు సంబంధించిన సంస్కరణలను తీసుకొచ్చామని కోర్ ప్యూర్ రేర్ అనే స్టేటస్టిక్స్ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి పరిచే విధంగా ముందుకు పోతున్నామని తెలిపారు.

# నేను చెబుతున్న మొదటి దయ్యం అతనే

- అతనే గుంపు మేస్త్రీ రేవంత్‌కు గూఢచారి
- కేసీఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్
- మాజీ ఎంపీ సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

**హైదరాబాద్, జనవరి 27:** తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు. ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు.



గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.



# సిట్ విచారణకు సంతోష్ రావు

**హైదరాబాద్, జనవరి 27:** బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ సోమవారం ఆయనకు నోటీసులు ఇచ్చింది. దాంతో ఇవాళ సంతోష్‌రావు సిట్ అధికారుల ఎదుట విచారణకు వచ్చారు. సోమవారం సిట్ నోటీసులు అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రేపు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరవుతానని, కేసు సంబంధించి వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని అన్నారు. కాగా ఇదే కేసులో గతంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను కూడా సిట్ విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేసింది.

# దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

- నేను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
- విద్య వ్యాపారం కావద్దు
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ, జనవరి 27:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్



ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎంను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు**

**హైదరాబాద్, జనవరి 27:** రాష్ట్రంలో పాత్రికేయుల సంక్షేమం, భద్రత, వృత్తి గౌరవాన్ని కాపాడేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల అక్రిడిటేషన్ అంశంపై అన్ని పాత్రికేయ సంఘాల సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని గతంలో విడుదల చేసిన జీవోలో మార్పులు చేర్పులు చేసి కొత్త జీవోను జారీ చేశామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రిగారి కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా అందరికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హౌసింగ్ ఏఈ

**ఆదిలాబాద్, జనవరి 27:** లంచం తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. నార్నూర్‌లోని ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడానికి ఏఈ శ్రీకాంత్ లబ్దిదారుల వద్ద నుంచి రూపాయలు 20,000 డిమాండ్ చేశాడు. దీంతో లబ్దిదారులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచన మేరకు పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితున్ని ఏసీబీ కరీంనగర్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

# సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి

**గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కేటీఆర్ బృందం**

**హైదరాబాద్, జనవరి 27:** సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు



పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

# వరంగల్‌లో రోడ్డు ప్రమాదం

**టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్**

**ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి**

**వరంగల్, జనవరి 27:** వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మట్టెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎంత కొట్లాడినా తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదు

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, జనవరి 27:** బీజేపీ ఎంత కొట్లాడినా తెలంగాణలో అధికారంలోకి రాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కర్ణాటక, తెలంగాణలో బీజేపీ లేదన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న పీసీసీ చీఫ్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీతో పాటు బీఆర్ఎస్ పని కూడా అయిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణంపై స్పందిస్తూ ఇంకా 2 డీసీసీ ప్రెసిడెంట్లు, మహిళా అధ్యక్షురాలి ఎంపిక పెండింగ్‌లో తెలిపారు. కేటీఆర్ సోషల్ మీడియాను పట్టుకుని పాకులాడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో బీఆర్ఎస్ లేదన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉందన్నారు. కవిత సొంత పార్టీ పెట్టి పోటీ చేసే ఆలోచనలో ఉన్నదన్నారు. నైనీ కోల్ బ్లాక్ పంచాయతీ మీడియా సృష్టేనని కొట్టిపారేశారు. ఈ అంశంపై కేసీ వేణుగోపాల్ వద్ద ఎలాంటి చర్చ జరగలేదన్నారు.



# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

**మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు**

**అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, జనవరి 27:** సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పటాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పటాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.





సంపాదకీయం

# మేడారం.. ఓ మహా జనజాతర!

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ది చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం
- ఒప్పందం కుదిరిందన్న ప్రధాని
- వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు



**న్యూఢిల్లీ, జనవరి 27:** భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమే గాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్- యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5-10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷-జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

## వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



**న్యూఢిల్లీ, జనవరి 27:** బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అను-సరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

## నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం

## సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు




**న్యూఢిల్లీ, జనవరి 27:** యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

## నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

## పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.





# రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలి

**16 ఏళ్ల లోపు యవతకు సోషల్ మీడియాను దూరం చేయాలి**

**పొగాకుపై సెస్ బదులు జిఎస్టీతో తీవ్ర గందరగోళం**

**అఖిలపక్ష భేటీలో టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్**

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వాన్ని కోరారు. అఖిలపక్ష భేటీలో ఆయన టిడిపి పక్షాన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవ-నెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొగాకు వాణిజ్యం స్తంభించి పోయిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్‌షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు. పూర్వోదయ పథకం కింద ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్‌కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ. 2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాశ్ చంద్రబోస్, బీఆర్ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శ్రీశైలం టోల్ గేటు వద్ద తనిఖీలు

**భారీగా పట్టుబడిన నగదు**



**నంద్యాల, జనవరి 27:** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ. 30 లక్షల నగదును అధికారులు గుర్తించారు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

# అమరావతి రైతులకు మలి విడత ప్లాట్లు

**29న లాటరీ ద్వారా కేటాయించనున్న సీఆర్డీఏ**



**అమరావతి, జనవరి 27:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ నెల 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ప్లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ పక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు. సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈ-లాటరీ పక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ-లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టాలి



**అమరావతి, జనవరి 27:** ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషించాలని తెదేపా పార్లమెంట్ కమిటీలతో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు.. గుజరాత్‌లా వరుసగా ఎన్నికల్లో గెలవడం అలవాటు చేసుకోవాలన్నారు. 2004, 2009లో తెదేపా గెలిచి ఉంటే అభివృద్ధిలో రాష్ట్రం మరోలా ఉండేదని అన్నారు. 43ఏళ్ల తెలుగుదేశం పార్టీని 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోందని.. పార్టీలో ఉన్న ఎక్కువ మంది నేతల సగటు వయసు ఇప్పుడు 48 ఏళ్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంట్ కమిటీలతో సమావేశం సందర్భంగా సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో ఓట్లు పెరగాలే కానీ తగ్గ కూడదన్నారు. అందుకు తగ్గట్లుగా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలంగా తీసుకెళ్లాలి. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. కుప్పానికి హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామాలు ఆడారు. పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేశారు. తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టడం చాలా ముఖ్యం అని పార్టీ నేతలకు సూచించారు. మీడియాలోనే కాదు..మౌత్ టు మౌత్ చెప్పాలి. అప్పుడే క్లారిటీ వస్తుందని నేతలకు దిశానిర్దేశర చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ కేడర్‌కు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిశానిర్దేశర చేశారు. పార్టీ రోజురోజుకూ మరింత సమర్థవంతంగా పని చేసేలా బలోపేతం కావాలని పేర్కొన్నారు. అందుకే పార్టీలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించామని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 80 శాతం మంది కొత్త వారికి, విద్యావంతులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని గుర్తు చేశారు. దేశంలోనే యువ పార్లమెంట్ కలిగిన పార్టీగా టీడీపీ నిలిచిందని వ్యాఖ్యానించారు. సమర్థులకే పెద్దపీట వేసినట్టు వెల్లడించిన సీఎం, అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించామని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే పార్టీ కార్యక్రమాలకు అధ్యక్షులు, సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారో నివేదికలు తెప్పిస్తామని స్పష్టం చేశారు. పొలిటికల్ గవర్నెన్స్‌లో పార్లమెంట్ కమిటీల పాత్ర కీలకమని చంద్రబాబు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్లమెంట్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీలో పదవులు ఇచ్చేటప్పుడు కార్యకర్తల అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిన చంద్రబాబు.. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే కనీసం పది శాతం అదనంగా సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి మరింత బలపడిందని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, నిర్లక్ష్యం వహించిన వారిని పక్కనపెడతామని హెచ్చరించారు. పార్టీ సిద్దాంతానికి కట్టుబడి పనిచేయాలని, వచ్చిన అధికారాన్ని నిలబెట్టుకోవడం నాయకత్వం, శ్రేణుల బాధ్యత అని పేర్కొన్నారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని స్పష్టం చేసిన చంద్రబాబు.. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగినప్పుడే పార్టీ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పసుపు జెండా కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఏ పని జరిగినా కార్యకర్తలకు గుర్తింపు ఉండాలని, కార్యకర్తల ద్వారానే పనులు జరగాలన్నారు. సీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అనంతపురం జిల్లా ఆదర్శంగా ఉందని ప్రధాని మోదీ కూడా ప్రశంసించారని తెలిపారు. డబ్బులతో మాత్రమే రాజకీయాలు నడవవని, ప్రజల నమ్మకమే అసలైన బలం అని చంద్రబాబు స్పష్టం చేశారు. డీఎస్సీని సమయానికి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, 6 వేల పోలీస్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. స్టైఫండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12 వేల వరకు పెంచినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఇప్పుడు పాత్ హోల్ ఫ్రీ రోడ్ల దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పదవులు పొందిన వారి పనితీరును మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని, సరిగా పనిచేయకపోతే అవకాశం వేరొకరికి ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా నేతలు, కార్యకర్తల్లో కూడా మార్పులు రావాలని సూచించారు. రాబోయే రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో గెలిచేలా సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# టీడీపీలో కార్యకర్తలే అధినేతలు

మొదటి పేజీ తరువాయి

పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.



# ఏఐ సాయంతో తనను పోలిన నకిలీ మూవీ

**ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్**

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఆంధప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.





# బొబ్బిలికి సమీపంలో ఏనుగుల మంద

**ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**బొబ్బిలి, జనవరి 27:** విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దిబ్బగుడ్డివలస, రాజుపేట, సీతయ్యపేట గ్రామాల పరిధిలో సంచరిస్తున్నాయి. పిల్ల ఏనుగులతో కలిపి 8 ఏనుగులు పొరుగున ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, మక్కువ మండలాల సరిహద్దు నుంచి బొబ్బిలి పట్టణ సమీపానికి వచ్చేశాయి. మూడు రోజులుగా మొక్కజొన్న పంటను, రైతులు కళ్లాల్లో నిల్వచేసిన ధాన్యం బస్తాలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులకు ఆహారం దొరకకపోవడం, విశాఖ-రాయపూర్ వెళ్లే రైళ్ల రాకపోకల శబ్దాలతో ఏనుగులు ఇక్కడి నుంచి కదలడం లేదని అటవీ అధికారులు తెలిపారు.

# నార్నూర్ పాఠశాలల్లో "ఆరోగ్య పాఠశాల" విప్లవం

● పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా 'జీవన నైపుణ్యాల' వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులు

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా వినూత్న కార్యక్రమం



**నార్నూర్ జనవరి27( సమయం న్యూస్).:** కేవలం గణితం, సైన్స్ బోధనతోనే విద్య పరిపూర్ణం కాదని, 'ఆరోగ్యంగా జీవించే శాస్త్రం' కూడా విద్యలో భాగం కావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించిన "ఆరోగ్య పాఠశాల" కార్యక్రమం నార్నూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చుతోంది.గతంలో రక్తహీనత, వ్యక్తిగత శుభ్రత లోపం, మానసిక ఒత్తిడి వంటి కారణాలతో విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురై చదువులో వెనుకబడుతున్న పరిస్థితిని గమనించిన కలెక్టర్,"ఆరోగ్యకరమైన అలవాట్లు లేనిదే విద్య నిలదొక్కుకోదు" అనే భావనతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల దినచర్యలో భాగంగా వారాంత కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా

సోమవారం: వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు,

మంగళవారం: పోషకాహారం, ఐరన్ అధికంగా ఉండే ఆహారంపై అవగాహన,

బుధవారం: మానసిక ప్రశాంతత, ఒత్తిడి నివారణ,

గురువారం: వ్యసనాలకు దూరంగా ఉండటంపై అవగాహన,

శుక్రవారం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత,

శనివారం: ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాల పెంపుపై చైతన్యం, మారుమూల గ్రామాలకు నిపుణులు చేరుకోలేని పరిస్థితుల్లో "ఆరోగ్య ఖీవీ" ద్వారా రేడియో కార్యక్రమాల రూపంలో డాక్టర్లు, కౌన్సిలర్ల సూచనలను పాఠశాలల్లో వినిపించేలా వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నారు. అంతేకాకుండా నెలకొకసారి స్కిట్లు, క్విజ్‌లు, ర్యాలీల ద్వారా విద్యార్థులే గ్రామస్థులకు ఆరోగ్య పాఠశాల కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమ ఫలితంగా విద్యార్థుల గైర్హాజరు గణనీయంగా తగ్గి, ఉత్తీర్ణత శాతం పెరిగిందని అధికారులు తెలిపారు.పరీక్షలకు ముందు శ్వాస వ్యాయామాలు (బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు), మధ్యాహ్న భోజనంలో పోషకాలపై చర్చలు విద్యార్థుల అలవాటుగా మారాయి. పిల్లలు తమ తల్లిదండ్రులకు కూడా ఆరోగ్య సూత్రాలు నేర్పుతూ, సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతున్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, జీవన నైపుణ్యాలతో అనుసంధానిస్తూ భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు.

# ఉద్యోగుల హక్కులను కాపాడుతాం

● రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి

● ఏ ఆల్ మేవా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన చిన్నారెడ్డి



**హైదరాబాద్ జనవరి27( సమయం న్యూస్) :** ఉద్యోగస్తుల హక్కులను కాపాడుతాం. ముఖ్యంగా మైనారిటీ ఉద్యోగస్తుల హక్కులు కాపాడుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ 2026 డైరీ, క్యాలెండర్ను చిన్నారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా మైనార్టీలకు రావలసిన హక్కులను కాపాడటంలో అవసరమైతే పోరాటం చేసి వాటిని అమలు అయ్యేట్లు కాంగ్రెస్ పార్టీ పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మే వావా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఫరూక్ హుస్సేన్, డాక్టర్ వహీద్ షా ఖాద్రి, కోశాధికారి ఏం. ఏ. రషీద్, రాష్ట్ర నాయకులు జావేద్ అహ్మద్, తక్యుద్దీన్ అహ్మద్, ప్రవాస భారతీయుడు ముహమ్మద్ వాజీద్, సయ్యద్ అజమ్ హుస్సేన్, ఖాజా ఫరూఖ్ అలీ, ముంతాజ్ అలీ, అతి ఖుర్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

# వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు



**కరీం నగర్ జనవరి27( సమయం న్యూస్) :** రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహనాలను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను వినియోగం లోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్ ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.

# బి సి గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**సిద్ధిపేట జనవరి27( సమయం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని పాత ఎల్లెంకి ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. వంట గది మరియు డైనింగ్ హాల్ గదులు మురికిగా ఉన్నందున సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం డిటర్జెంట్ తో కడిగాకే వంట చెయ్యాలని డైనింగ్ హాల్ లో విద్యార్థులకు భోజనం పెట్టాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. మళ్ళీ ఒక గంటలో వస్తానని మొత్తం శుభ్రం చెయ్యాలని పారిశుధ్య సిబ్బందిని హెచ్చరించారు.

గంట తర్వాత మళ్ళీ గురుకుల పాఠశాలలో పారిశుధ్య సిబ్బంది పనిని పర్యవేక్షించారు. వంట గది, డైనింగ్ హాల్ కడిగినాక ఎంత శుభ్రం గా ఉందని రోజు ఇలాగే చెయ్యాలని మళ్ళీ పర్యవేక్షణకు వచ్చినపుడు అపరిశుభ్రంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదయం ఇడ్లీ పెట్టమని మధ్యహ్నం అన్నం, చిక్కుడుకాయ, గుడ్డు, సాంబారు చేస్తున్నట్లు వంట సిబ్బంది తెలపగా విద్యార్థులకు రుచికరంగా వండాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో మెటీరియల్ ను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం రోజు ఆహార పదార్థాలను అందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ పాటించడం తో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ జనవరి27( సమయం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, మత పెద్దలతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, అందువల్ల అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సహర్, ఇఫ్తార్ సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మసీదుల వద్ద వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. మసీదులు, ఈద్గాల పరిసరాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. పండుగ సమయంలో పండ్లు, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో ఉండేలా సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అధికారులు, మత పెద్దలు సమన్వయంతో రంజాన్ వేడుకలు ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, రంజాన్ మాసంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో 'అరైవ్ అలైవ్' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. రాత్రి 11:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగవద్దని, నాయకులు, పెద్దలు యువతకు సూచించాలని కోరారు. అనంతరం పలువురు మత పెద్దలు తమ సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కలీమ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మసీదుల కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ జనవరి 27 ( సమయం న్యూస్)** బోధన్ మండలం అమ్దాపూర్ లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని, విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని హితవు పలికారు. తరచూ ఇంటికి వెళ్ళే బాలికల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు పదేపదే ఎందుకు వెళ్తున్నారు అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఇటీవలే బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల అజాగ్రత్త వల్ల ప్రమాదం బారిన పడి మృతి చెందిందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా బాలికల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అంతకుముందు 8వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా, పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహారీ గోడ నిర్మాణం జరిపించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చి వేయించాలని, విద్యుత్ వైరింగ్ సరి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం ,జనవరి 27: ( సమయం న్యూస్ ) :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముం దుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యా ంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయా లని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు.అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రా కుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఆర్ ఓ ,ఏ ఆర్ ఓ లకుశిక్షణ



**సిద్ధిపేట జనవరి27( సమయం న్యూస్).:** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించాం. అలాగే జిల్లాలో చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు సైతం పగడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామినేషన్, పోలింగ్ బూత్ అరేంజ్మెంట్, కౌంటింగ్ ప్రక్రియ గూర్చి మాస్టర్ ట్రైనర్ అందించే శిక్షణ క్లుప్తంగా నేర్చుకోవాలని రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అందించిన ఎలక్షన్ కరదీపిక లోని మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ జరపాలని సూచించారు. ప్రతి అర్ఓ ఎలక్షన్ కరదీపికను ఒక భగవద్గీతలా భావించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలక్టోరల్ రోల్ అతి ముఖ్యమైనదని తెలిపారు. మంచి శిక్షణ పొంది మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఒక నిబద్ధదతో పనిచేయాలనీ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్, దుబ్బాక మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్, మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ఉద్యోగుల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి.




**నారాయణపేట, జనవరి,27(సమయం న్యూస్) :** Arrive Alive రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, మెప్మా, సేర్ప్, అంగన్వాడి ఉద్యోగస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... Arrive Alive కార్యక్రమనీ గత 10 రోజులుగా జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, డ్రైవర్లు, వాహనదారులు, వ్యాపారస్తులు, యువకులు, ప్రజలకు విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు, రోడ్డు ప్రమాద బాధితులతో కలిసి బ్లాక్ స్పాట్స్‌ను సందర్శించి ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. వారు తమ బాధలను వివరించినప్పుడు ఆ బాధలు వర్ణనాతీతమని, ఒక కుటుంబంలో పెద్ద వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో చేతులు, కాళ్లు విరగడం లేదా శాశ్వత వికలాంగత్వం కలిగితే జీవితాంతం ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని హితవు పలికారు. ఈ అవగాహన కార్యక్రమాల చివరి దశలో ప్రజలకు నేరుగా సేవలందించే ఉద్యోగస్తులకు అవగాహన కల్పించడం ఎంతో కీలకమని, మీరు విధి నిర్వహణలో బయటికి వెళ్ళినప్పుడు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిం చాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా ఆశా వర్క ర్లు, అంగన్వాడి, మెప్మా, సేర్ప్ ఉ ద్యోగస్తులు ప్రజల్లోకి వెళ్లిన ప్పుడు వారికి రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్ గురిం చి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కనీసం మరో పది మందికి రోడ్డు భద్రతపై అవ గాహన కల్పించాలని, అలా చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన మంచి పని చేసినవారమవుతామని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు: అధిక వేగంతో వాహనాలు నడపడంహెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవ డంమద్యం సేవించి వాహనం నడపడంమొబైల్ ఫోన్ ఉ పయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నియమాలు పాటించకపోవడం తప్పు దారుల్లో వాహనాలు నడపడం ఓవర్‌టేకింగ్‌లో నిర్లక్ష్యం, రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడగలమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జనవరి 27,( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్ తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఓ. పి., రిజిస్టర్లు, పారిశు ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించారు. అనారోగ్య సమస్య లతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉ ంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పక్క బందీగా చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంతన్న ఎప్పటికైనా హీరోనే !

- సంతన్న, ఆయనలో నాకు నచ్చిన గుణం.
- కేసీఆర్ గారి సేవలో ఉండడం.
- దాదాపుగా 30 ఏళ్ల నుండి ఆయనకు తల్లి , తండ్రి , గురువు , దైవం అన్నీ కేసీఆర్ గారే .




నెలలో తన భార్యా పిల్లలతో 5-6 రోజులు ఉంటే మిగతా సమయం మొత్తం కేసీఆర్ గారి వెన్నంటే ఉంటారు. కేసీఆర్ గారు ఉదయం లేచిన దగ్గర నుండి ఆయన రాత్రి నిద్రపోయే వరకు 80% టైం పెద్దాయనతోనే ఉంటారు. మిగతా టైమ్ ఒక పిలుపు దూరంలో ఉంటారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంతన్న అసలు ఎప్పుడు నిద్రపోయేవారో కూడా తెలియదు. చాలా సార్లు ఎక్కడ సోఫాలో కూర్చుంటే అక్కడే కునుకు తీయడం నేను చాలా సార్లు గమనించాను. ఏడున్నరేళ్ళు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దగ్గర ఉన్నప్పుడు నేను ఆయన నుండి చిన్న సహాయం కూడా తీసుకోలేదు. ఆయనను పొగడాల్సిన అవసరం నాకు అసలే లేదు. కానీ కేసీఆర్ గారికి నిత్యం అందుబాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకోవడం నాకు సంతన్నను బాగా కనెక్ట్ చేసింది. ఆయన అనే కాదు కేసీఆర్ గారి దగ్గర ఉండే వ్యక్తిగత సేవకులు అన్నా నాకు చాలా అభిమానం. ఎందుకంటే వాళ్ళు తెలంగాణకు ప్రాణం పోసిన ఒక మహానుభావుడి సేవలో ఉన్నరు అనేది నా ఫీలింగ్ . తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిత్యం సేవలందించే పూజారికి సాష్టాంగ నమస్కారం చేసే అవకాశం వస్తే మనం వదులుకుంటామా ?! ఇది కూడా అంతే. కేసీఆర్ గారితో ఒక్క ఫోటో దిగితే ఈ జన్మకు చాలు అనుకునేవాళ్ళు తెలంగాణలో కొన్ని లక్షల మంది ఉన్నరు. అలాంటిది ఒక 30 ఏళ్లుగా కేసీఆర్ గారికి మరో చిన్న గుండెకాయ లాగా ఉండడం ఎంత అదృష్టం. అందుకే నాకు సంతన్న అంటే చాలా అభిమానం , ప్రేమ . ఇక ఆయన మీద కొందరు నీచులు చేస్తున్న ప్రచారానికి వద్దాం. సంతన్న కేసీఆర్ గారికి తెలియకుండా ఇక్కడ పుల్ల తీసి అక్కడ పెట్టడు. కేసీఆర్ గారు ఒక పుస్తకం చదువుకుంటూ ఉంటారు. ఆ టైంలో ఒక బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేనో , ఎంపీనో సంతోష్ గారికి ఒక పని మీద అర్జెంటుగా కలవాలని అనుకుం టున్నట్లు సంతోష్ గారికి మెసేజ్ పెడతారు. కేసీఆర్ గారి మూడ్ ను బట్టి సంతన్న ఆ విషయాన్ని చెబుతారు. జన్యూన్ అయితే కేసీఆర్ గారు వెంటనే ఫోన్ కలిపి ఇవ్వమంటారు. అది జనరల్ సబ్ మిషన్ అనుకుంటే , అంతకు ముందే ఉద్యోగ బదిలీ లాంటిది అడిగి ఉన్నట్లు గుర్తుకు వస్తే కేసీఆర్ గారు ఏమీ మాట్లాడరు. దాన్ని బట్టి సంతోష్ గారికి అర్థమైపోతుంది. మళ్ళీ ఒక గంట తర్వాత అదే నాయకుడు మెసేజ్ చేసినా ఫోన్ చేసినా 'సార్ కు చెప్పిన' అని సంతన్న చెప్తారు. ఇది అర్థం చేసుకోని వాళ్ళు సంతన్న గురించి తప్పుగా ప్రచారం చేస్తున్నరు. పెద్ద సార్ ను కలవనివ్వడం లేదని అపార్థం చేసుకుంటున్నరు. ఆయన పెద్ద సార్ కు తెలియకుండా ఏ పనీ చేయరు. అవకాశం ఉన్నంత వరకు పార్టీ నాయకులను , కార్యకర్తలను పెద్దాయనకు కలిపించడానికి ప్రయత్నిస్తారు. కేసీఆర్ గారు బిజీ ఉంటే ఒక్కోసారి రిప్లై ఇవ్వడానికి కూడా ఇబ్బంది పడతారు. సంతన్న ఒక వైట్ పేపర్ లాంటి వ్యక్తి . ఆయన ఇష్టం వచ్చినట్లు చేస్తే కేసీఆర్ గారి దగ్గర రెండేళ్లు కూడా ఉండేవారు కాదు. ఒక ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే నాయకుడికి ఇంత పెద్ద పార్టీ నుండి వేల ఫోన్ కాల్స్ , మెసేజ్ లు వస్తుంటాయి. అర్జెంటు ఉన్న వాటికి మినహా మొత్తం ఫోన్లు చేసిన అందరి గురించీ ముఖ్యమంత్రికి చెప్పడం అసలే సాధ్యం కాదు. ఎవరో ఒక కార్యకర్త అపార్థం చేసుకున్నారంటే అర్థం చేసుకోవచ్చు . కేసీఆర్ గారి రక్తం పంచుకుని పుట్టిన బిడ్డ , ఆమె స్థానంలో కేసీఆర్ గారికి సేవలందిస్తున్న సంతన్న గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే ఊరుకోవడానికి మనసు అంగీకరించడం లేదు. కేసీఆర్ గారి వెన్నంటి ఉండే ఏ నాయకుడిని గాని , కార్యకర్త గురించి గానీ ఇష్టం వచ్చినట్లు ఎవరు మాట్లాడినా సహించడానికి నాతో సహా తెలంగాణలో ఉన్న 60 లక్షల మంది బి.ఆర్.ఎస్ క్యాడర్ సిద్ధంగా లేరు. కేసీఆర్ గారి గురించి , బిఆర్ఎస్ గురించి చిల్లరగా మాట్లాడకుండా మీకు దమ్ముంటే ప్రజలకు మేలు చేసే ఎజెండాలు తీసుకుని మంత్రి , ముఖ్యమంత్రి , ప్రధాన మంత్రులు అవ్వండి . మాకు అభ్యంతరం లేదు.

# హంటర్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం.. 9 నెలల గర్భిణీ డాక్టర్ మృతి



వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన డాక్టర్ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న డాక్టర్‌ను లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో హంటర్ రోడ్డులో వేగంగా వచ్చిన లారీ ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ మమతను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదంగా మారింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ప్రమాదం పట్ల వైద్య వర్గాలు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, హంటర్ రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలు మరింత కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అమెరికా లో శీతాకాల తుఫాన్ లో 28 మంది మృతి.

**వాషింగ్టన్ / డిల్లీ జనవరి27( సమయం న్యూస్). :** అమెరికా వ్యాప్తంగా వీకెండ్‌లో విస్తృతంగా ప్రభావం చూపిన శక్తివంతమైన శీతాకాల తుఫాను కారణంగా వాతావరణ సంబంధిత ఘటనల్లో కనీసం 28 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తుఫాను కారణంగా భారీగా మంచు కురవడం, తీవ్రమైన చలి పరిస్థితులు, బలమైన గాలులు వీచడంతో అనేక రాష్ట్రాల్లో సాధారణ జీవనం అస్తవ్యస్తమైంది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు, పెద్దఎత్తున విమాన సర్వీసులు రద్దయ్యాయి. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో అత్యవసర సేవా బృందాలు హై అలర్ట్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలు నివారించాలని సూచించారు.



## ఖైరతాబాద్ పెద్ద గణేష్ వెనుక భాగంలో శ్రీనివాస్ నగర్ లో ఓ చిన్నారిపై కుక్కల దాడి.

ఇంటి ముందు అడుకుంటుడగా దాడి చేసిన కుక్కలు. ప్రస్తుతం బంజారాహిల్స్ లోని రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న... చిన్నారి పాక శార్వి యూకేజీ చదువుతోంది.

## 29 నుండి ఖమ్మం కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు

- సీఎం కప్ క్రీడల క్లస్టర్ ఇంచార్జి బి. కృష్ణయ్య



**ఖమ్మం , జనవరి 27 : ( సమయం న్యూస్ ) :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడలు ఈ నెల 29, 30, 31, తేదీల్లో సర్దార్ పటేల్ స్టేడియం లో ఖమ్మం మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య (ఐఏఎస్) ఆధ్వర్యంలో జరగనున్నాయని సీఎం కప్ క్రీడల క్లస్టర్ ఇంచార్జి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీఎం కప్ క్రీడలు కబడ్డీ, కోకో, వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్, కరాటే, చెస్, పోటీల నిమిత్తం రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ఈ నెల 29 ఉదయం 9 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని మండల విద్యాశాఖ అధికారిని శైలజ లక్ష్మీ , డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, నవ్య జ్యోతి డి ఇ ఒక ప్రకటనలో తెలియజేశారనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దుటలో భాగంగా ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ జనవరి27( సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించనున్నట్లు, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని తెలిపారు. ఈ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్నాయి. మొత్తం 2,996 మున్సిపల్ వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల స్వీకరణ రేపటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ నెల 31న నామినేషన్ల స్క్రూటీనీ నిర్వహించనుండగా, ఫిబ్రవరి 3వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఓటర్ల సంఖ్య 52 లక్షల 43 వేలుగా ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వెల్లడించారు. ఇందులో పురుష ఓటర్లు 25 లక్షల 62 వేల మంది, మహిళా ఓటర్లు 26 లక్షల 80 వేల మంది ఉండగా, ఇతర ఓటర్లు 640 మంది ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## మైనారిటీ నిరుద్యోగ యువత ఉపాధి కోసం డిజిటల్ ప్లాట్ ఫామ్

**నిజామాబాద్ జనవరి27( సమయం న్యూస్) :** డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (ఐజుజు): నిరుద్యోగ యువతకు ఉపాధిని కనుగొనడానికి సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫారమ్. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కే. క్రిష్ణ వేణీ తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు, వివిధ కంపెనీలు, ఉపాధి ఏజెన్సీలతో ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఆధారిత మొబైల్ యాప్ 'డేట్ మొబైల్', వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రారంభించిన ఈ డిజిటల్ సౌకర్యాన్ని మైనారిటీ కమ్యూనిటీకి చెందిన మైనారిటీ విద్యావంతులైన నిరుద్యోగ యువత అందరూ పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఒక ముఖ్యమైన అంశాన్ని హైలైట్ చేస్తూ, పైన పేర్కొన్న మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవడానికి విద్యార్హతకు ఎటువంటి పరిమితి లేదని, అన్ని రకాల విద్యా మరియు సాంకేతిక సామర్థ్యం ఉన్న అభ్యర్థులు ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేయడం ద్వారా వారు కోరుకున్న వృత్తికి సంబంధించిన ఉపాధి అవకాశాలను కనుగొనవచ్చని అధికారి తెలిపారు. ఐజుజు న నమోదు ప్రక్రియ గురించి సమాచారాన్ని అందజేస్తూ, ఔత్సాహికులు తమ మొబైల్ ఫోన్‌లలో గూగుల్ ప్లే స్టోర్ నుండి 'డేట్ తెలంగాణ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా తమను తాము జాబ్ సీకర్‌గా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## ట్రస్మా' ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా జాఫర్ మతీన్



**ఖమ్మం, జనవరి 27: ( సమయం న్యూస్ )** స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియే షన్(ట్రస్మా) ఖమ్మం డివిజన్ ఎన్నికలు నగరంలోని గీతాంజలి విద్యానికేతన్ లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో డివిజన్ అధ్యక్షుడిగా జాఫర్ మతీన్ , కార్యదర్శిగా కె. సూరిబాబు, కోశాధికారిగా బి. మోహన్ రెడ్డి ఎన్నికయ్యారు. రాబోయే రోజుల్లో సభ్యుల సహకారంతో పారదర్శకంగా, న్యాయబద్ధంగా, ఐక్యతతో పనిచేస్తామని వారు చెప్పారు. ఎన్నికల అధికారిగా ఎండీ అజారుద్దీన్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, నాయుడు వెంకటేశ్వరరావు, నాసరయ్య పాల్గొన్నారు.

## మేడారం జాతర వివరాలు.



1వ-రోజు: తేదీ-28 జనవరి
సాయంత్రం 6:00 గంటలకు
శ్రీ సారలమ్మ అమ్మవారు మరియు శ్రీ గోవిందరాజు పగిడిద్ద రాజులు గద్దెలకు రాక.

2వ-రోజు : తేదీ-29 జనవరి
సాయంత్రం 6:00 గంటలకు
శ్రీ సమ్మక్క
అమ్మవారు గద్దెలకు రాక.

3వ-రోజు: తేదీ-30 జనవరి
భక్తులు మొక్కుబడులు మరియు ప్రార్థనలు చేసే రోజు.

4వ-రోజు : తేదీ-31 జనవరి
సాయంత్రం 6:00 గంటలకు
శ్రీ సమ్మక్క ఁశ్రీసారలమ్మ అమ్మవారు మరియు
శ్రీ గోవిందరాజు ఁ పగిడిద్ద రాజులు
తిరుగు ప్రయాణం.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష




**నిర్మల్ జనవరి27( సమయం న్యూస్). :** మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్, డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఉద్యోగులు సమ్మె

**కొత్తగూడెం జనవరి27( సమయం న్యూస్) :** 5 రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ రోజు కొత్తగూడెం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీని ఉద్దేశించి ఖ. శ్రీకాంత్, ప్రాంతీయ కార్యదర్శి, ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్,భవానీ శంకర్, కార్యదర్శి, ఎస్‌బీఐ యూనియన్,ఈ. శాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎజజదీజూా,వి. కృష్ణారావు, కార్యదర్శి, డీసీసీబీ,శ్రీకాంత్, కార్యదర్శి, యూనియన్ బ్యాంక్ -- కొత్తగూడెంమాట్లాడారు.బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించి, పని--వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించేందుకు 5 రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరం అని వారు స్పష్టం చేశారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు.

## స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో 'గాంధీ మార్గం' కార్యక్రమాన్ని నిర్వహించిన సీబీసీ

●'వైష్ణవ జన తో' తెలుగు వెర్షన్‌ను 'గాంధీ మార్గం' ద్వారా ప్రదర్శించిన సీబీసీ



**హైదరాబాద్.జనవరి27( సమయం న్యూస్) :** స్వచ్ఛతా పక్వాడా, అమరవీరుల దినోత్సవం, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను పురస్కరించుకుని, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), బొల్లారంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సహకారంతో మంగళవారం రోజున గాంధీ మార్గం అనే కార్యక్రమం ద్వారా 'వైష్ణవ జన తో' భజనను నాటక రూపంలో ప్రదర్శించింది.ప్రదర్శన అనంతరం పెద్దఎత్తున విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మాగాంధీ ఆశయ స్ఫూర్తితో విలువలతో కూడిన జీవన విధానాన్ని ప్రోత్సహించటం దీని లక్ష్యం.ఈ కార్యక్రమంలో సీబీసీ అధికారులు, సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 5, 2026 వరకు హైదరాబాద్‌లోని వివిధ పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయాల్లో ఇటువంటి కార్యక్రమాలను సీబీసీ నిర్వహించనుంది.



**చేవెళ్ల,జనవరి. 27(సమయం న్యూస్):** మంగళవారం నాడు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, సమక్షంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల గ్రామ దీ=ా, దీజీూ పార్టీల నాయకులు వార్డుమెంబర్ చాన్, అబ్దుల్ గని, మైబూబ్, జాంగిర్, మహమ్మద్ పాషా, మహమ్మద్ జాంగిర్, హైమత్, షబ్బీర్, ఎెష్ట్ర రవి, ముస్తఫా, హఫీజ్, హరికృష్ణలి వారి అనుచరులు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే వారినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ... శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ.

● అడిషనల్ కలెక్టర్ పాండు
●మున్సిపల్‌కమిషనర్లు,ఆర్వోలు, ఏఆర్వోలు, టిఓటి లకుశిక్షణ తరగతులు




**సంగారెడ్డి, జనవరి 27:( సమయం న్యూస్)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు సమన్వయంతో, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పడాలని అడిషనల్ కలెక్టర్ పాండు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల లో భాగంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు పాల్గొని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు.రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్నికల నిర్వహణ లో అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, అధికార పరిధి, ఎన్నికల నిబంధనల అమలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.అనంతరం శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల సంఘం నిబంధనలు, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ రోజు చేపట్టాల్సిన చర్యలు, ఓట్ల లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్రంగా వివరించి మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, టి ఓ టి లకు అవగాహన కల్పించారు.శిక్షణ సమయంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 11 మంది మున్సిపల్ కమిషనర్లు, 103 మంది రిటర్నింగ్ అధికారులు, 103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,22 మంది ట్రైనింగ్ ఆఫ్ ట్యూటర్స్ శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామాచారి, మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, టిఓటీలు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ



**హైదరాబాద్, 27(సమయం న్యూస్) :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఖైరతాబాద్‌లోని నవీపొూదీ పరిపాలనా భవనంలో జరిగినది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన కె.అశోక్ రెడ్డి ఐ.ఏ.ఎస్, ఎం.డి, మయాంక్ మిట్టల్ ఐ.ఏ.ఎస్, ఈ.డి నవీపొూదీ మరియు టి.జి.వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ. బి.శ్యామ్ చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్‌కు కార్యాలయ భవనం కొరకు స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరడం జరిగినది. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ఇట్టి కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్ గార్లు, హైదరాబాద్ జిల్లా టి.జి.వో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ఆశన్న, ట్రెజరర్ మదుగూరి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఎస్.ఎంజుల రెడ్డి , సంయుక్త కార్యదర్శులు డాక్టర్.క్రొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి.పెరయ, డాక్టర్.సునీత జోషి, ఎం.డి. గౌస్, పబ్లికేషన్ సెక్రెటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టి.వి సరస్వతి, డాక్టర్.సాయిబాబా, బి .జ్యోతి, సి.జి.ఎం. చంద్ర జ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ యొక్క ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

## తాండూరు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ

●జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణకుమారి



**తాండూరు మున్సిపల్,(మం)జనవరి,27(సమయం న్యూస్)**
వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి తాండూర్ పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందిస్తున్న సేవల గురించి సిబ్బందికి తగు సూచనలు చేస్తూ, రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని వారి వారి విధులను సేవా దృక్పథంతో నిర్వహించాలని సూచించారు.అనంతరం ఎం సి హెచ్ హాస్పిటల్ సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను మరియు న్యూట్రిషన్ రిహబిలిటేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు. అక్కడ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను , వారు నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పోషకాహార లోపంతో వచ్చే చిన్నారులకు వారి శరీర బరువును సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుగుణంగా వైద్య సిబ్బంది పనిచేసి వారికి తగిన పోషకాహారం అందించాలని, ఆ పిల్లలతో పాటు ఉన్న తల్లిదండ్రులకు వారి దినసరి కూలి నష్టపోకుండా వారు ఆసుపత్రిలో సాధారణ స్థితికి రావడానికి ఉన్నన్ని రోజులు వారికి డైలీ వేజెస్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికప్పుడు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని, వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని లేనియెడల క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు డిప్యూటీ డెమో శ్రీనివా సులు, ఆస్తిన్ మలేరియా ఆఫీసర్ సత్యం,హెచ్.సి సువర్ణ పాల్గొన్నారు.

## స్పీకర్ ను కలిసిన జపాన్ అయిచి ఎకనమిక్ ఫోరం.



**హైదరాబాద్ జనవరి27( సమయం న్యూస్).:** తెలంగాణ రాష్ట్ర శాసనసభను సందర్శించిన జపాన్ దేశంలోని అయిచి (ూాఅఎష్ట్రఱ) రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల బృందంతో కూడిన అయిచి ఎకనామిక్ డెవలప్మెంట్ ఫోరం. ఫోరం చైర్మన్ హిరిహితో కోండో మరియు తొమ్మిది మంది అయిచి రాష్ట్ర మీూా ల బృందానికి స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మరియు మండలి కార్యదర్శి డాక్టర్ వి. నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి, అధికారులు.సభాపతి గారి ఛాంబర్ లో సమావేశమైన తెలంగాణ- అయిచి రాష్ట్ర సభ్యుల బృందం, వివిధ రంగాలలో సహకారంపై చర్చించారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతం సంస్కృతి, సాంప్రదాయాలు ఉన్నతమైనవి. తెలంగాణ రాష్ట్రం 2014 లో నూతనంగా ఏర్పడింది. శాసనసభలో 119 మంది సభ్యులు, శాసనమండలి లో 40 మంది సభ్యులు ఉన్నారు. శాసనసభ సభ్యులను ఎన్నికల ద్వారా నేరుగా ప్రజలు ఎన్నుకుంటారు. తెలంగాణ శాసనసభలో చర్చలు అర్ధవంతంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రైజింగ్ నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడానికి కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయి. గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ. భారతదేశం జపాన్ దేశాల మధ్య మొదటినుంచి చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటికీ పెట్టుబడులకు అన్ని విధాలుగా మంచి వాతావరణం ఉన్నది. ఈసందర్భంగా జర్మనీ బృంద సభ్యులకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

# అరణ్య సంరక్షణతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి

● యం పీ . రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం, జనవరి 27 : ( సమయం న్యూస్ ) :** తెలంగాణ రైజింగ్ -- విజన్ 2047కు అనుగుణంగా, అరణ్యాలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, అక్రమ ఆక్రమణలను నియంత్రించడం, అలాగే మానవ--వన్యప్రాణి సంఘర్షణలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ ముందడుగు వేసిందని,అరణ్య సంరక్షణను గ్రామీణ ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ, అరణ్యాలపై ఆధారపడే సముదాయాలకు స్థిరమైన గ్రీన్ జీవనోపాధులు కల్పించే దిశగా జిల్లా అరణ్య అధికారి, ఖమ్మం ప్రతిపాదించిన వినూత్న కార్యక్రమమే “తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం” అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన “తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం పైలట్ ప్రాజెక్టును పార్లమెంట్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ “అడవులను రక్షించుకుంటూనే సముదాయ ఆధారిత గ్రీన్ జీవనోపాధులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. “తెలంగాణ రైసింగ్ -- విజన్ 2047” లక్ష్యాలకు అనుగుణంగా వన సంరక్షణ సమితులను (ఖూా) స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్దే ఈ వినూత్న ప్రయత్నాన్ని ఎంపీ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అరణ్య సంరక్షణ ఫలితాలు మరియు సముదాయ ఆదాయం రెండింటినీ ఒకే పాలనా వ్యవస్థలో అనుసంధానిస్తూ




స్థిరమైన జీవనోపాధులను అమలు చేయడమే ఇట్టి ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు.అరణ్యాలను నాశనం చేయకుండా, అరణ్యాల నుంచే ఆదాయం అనే సిద్ధాంతమే ఈ కార్యక్రమానికి పునాది అని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, పర్యావరణ భద్రతతో పాటు గ్రామీణ సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అన్నారు. నైపుణ్యాభివృద్ధి, యూనిట్ల స్థాపన, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాల ద్వారా వన సంరక్షణ సమితులను పనితీరు ఆధారిత సముదాయ సంస్థలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నెలవారీ కెపిఐలు, పారదర్శక లెక్కలు, ఆడిట్ క్రమశిక్షణతో ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న యూనిట్ల బలోపేతంవ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ఆటోలు, టెంట్ యూనిట్లు, లీఫ్ ప్లేట్ యూనిట్లు వంటి ఆస్తులను వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ లింకేజీల ద్వారా స్థిర ఆదాయ వనరులుగా అభివృద్ధి చేయనున్నట్లు అటవీ అధికారి అన్నారు. కేంద్ర పథకాలు జిఐఎం, కాంపా, నేషనల్ బాంబు మిషన్, పీఎంఇజిపి/ఎంఎస్ఎంఇ, పీఎం కెఇవై, పీఎం సూర్య ఘర్ తదితర పథకాలు సద్వినియోగం చేసుకొనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ, సెర్ప్, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ ల సహకారం తీసుకోనున్నట్లు అటవీ అధికారి అన్నారు.భాగస్వామ్యాలు: జెఐసిఏ, సిఎస్ఆర్ సంస్థలు, ఎన్జీవోస్ ల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. “తెలంగాణ వన్ జీవన్‌ధారా -- ఖమ్మం” ద్వారా వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, అరణ్య సంరక్షణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని, ఈ కార్యక్రమం 2047 నాటికి జిల్లా అంతటా విస్తరించి, ఖమ్మం జిల్లాను పర్యావరణ--ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతుందని జిల్లా అటవీ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎఫ్డివో మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ ఎన్నికల షెడ్యుల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.

- ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జనవరి,27 (సమయం న్యూస్) :** నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు -- 2026రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీ లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ స్నేహ మెహర, స్థానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, తాండూర్, వికారాబాద్, కోడంగల్ , పరిగి మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు: నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం)(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)(సాయంత్రం 5.00 గంటల వరకు)నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)(ఉదయం 11.00 గంటల నుండి)చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం) (పరిశీలన పూర్తయిన వెంటనే)అప్పీల్ దాఖలు చేసుకునే



చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)(సాయంత్రం 5.00 గంటల వరకు) అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)(సాయంత్రం 5.00 గంటలకు ముందు)నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం) (ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)రీ-పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం) లిఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం) (ఉదయం 8.00 గంటల నుండిలి )ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చింది.ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, మరియు సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

-- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట,జనవరి,27 (సమయం న్యూస్) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణ పేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇంతవరకు జరిగిన రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చించిన అంశాలు, చేపట్టిన పనుల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అందరూ కేవలం సమస్యలనే ప్రస్తావిస్తే సరిపోదని, వాటి పరిష్కారానికి ఏం చేయాలో ప్రణాళిక ను రూపొందించుకోవాలని ఆమె తెలిపారు. వారం రోజులలోపు పోలీసు శాఖ, విద్యాశాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఎన్ హెచ్ , మున్సిపల్ శాఖలు క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో రోడ్లకు సమీపంలో ఉన్న పాఠశాలలను గుర్తించి, ఆయా పాఠశాలల ముందు స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు ప్రమాద నివారణకు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలని ఆమె కోరారు. 2026 జరుగుతున్న మొదటి సమావేశమని, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇంత వరకు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలన్నారు. నెలలో ఖచ్చితంగా ఒక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అయితే వారం




తర్వాత నిర్వహించే సమావేశానికి వారం రోజుల పాటు ప్రమాదాల నివారణ కు తీసుకున్న చర్యలు, ఇక ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యల నివేదికతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో లారీలు,టిపర్లు రాంగ్ సైడ్ లో వెళ్తున్నాయని వాటికి జరిమానా విధించాలని కలెక్టర్ ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో బ్లాక్ పాయింట్ల వద్ద జరిగే ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బీ, ఎన్ హెచ్, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సంయుక్త పరిశీలన చేసి నివేదిక తయారు చేస్తారన్నారు. అలాగే ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అక్కడ కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు.అయితే జిల్లాలో జరిగిన 100 ప్రమాదాలలో ఎక్కువగా డ్రైవర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్ల జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుంచి రాత్రి వేళ అది కూడా జాతీయ రహదారులపైనే జరిగాయని ఆయన తెలిపారు.ఇంకా చాలా ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పోలీసులకు సమాచారం అందటం లేదని, ప్రమాదం జరిగిన మూడు రోజులకు వచ్చి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులను గంటలోపు సమీప ఆస్పత్రికి తరలించినప్పుడు ఆయా అస్పతుల నుంచి సమీప పోలీసు స్టేషన్ల కు సమాచారం అందించే విధంగా వైద్య శాఖ అధికారులు కొంత చొరవ చూపాలని ఎస్పీ కోరారు. ప్రమాదం జరిగిన గంట లోపు సమీప ఆసుపత్రులకు తరలించే గోల్డెన్ అవర్ గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బీ ఎస్. ఈ. రమణయ్య, డీ. ఈ. రాములు, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య,వైద్య ఆరోగ్య శాఖ అధికారి భిక్షపతి, పీ ఆర్ ఈ ఈ జబ్బార్, డి.పి.వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీలో చేరికలు

● మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డు నుండి పోటీలో సిపిఐ పార్టీ

**చేవెళ్ల జనవరి:27.( సమయం న్యూస్) :** ఈరోజు చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిరుపేదల కోసం కార్మికుల కోసం కర్షకుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పేదల పక్షాన పోరాటాలు చూసి సిపిఐ పార్టీలో ఈరోజు చేవెళ్ల ప్రాంతానికి చెందిన సాల్రా వెంకటేష్, పరివేద సత్యం, కుక్కుడాల వెంకటేష్ ,తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీలో చేరినారు .వీరికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ,కలిసి వారికి సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డు నుండి సాల్రా వెంకటేశు సిపిఐ పార్టీ నుండి పోటీలో ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ,ఎన్‌ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ,ఒగ్గు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1,2 తేదీలలో సిపిఆర్ గురించి ఉచిత శిక్షణ



**సికింద్రాబాద్, జనవరి 27 :** మన కళ్లెదుటే ఎవరైనా వ్యక్తి గుండెపోటుకు గురైతే, వెంటనే వారికి కార్డియో పల్మనరీ రెసిసిటేషన్ (సిపిఆర్) చేసి అతడి ప్రాణం కాపాడవచ్చని గాంధీ మెడికల్ కాలేజీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.ఆర్. లింగమూర్తి అన్నారు.

మంగళవారం జీఎంసీ అలుమ్ని ఎడ్యుకేషన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ పి.మహేశ్వర్ రెడ్డి, అమెరికా నుండి వచ్చిన డాక్టర్ ఎస్. రవీందర్, జనహిత సేవా ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ ఎస్.నర్సింహమూర్తి, శ్రీధర్ మాట్లాడారు. గాంధీ మెడికల్ కళాశాల అలుమ్ని అసోసియేషన్, జిఎంసి గ్లోబల్ అలయన్స్, జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాధారణ పౌరుల కోసం ఫిబ్రవరి 1వ, 2వ తేదీలలో గాంధీ మెడికల్ కాలేజీ లోని ఆలుమ్ని ఎడ్యుకేషన్ సెంటర్ లో కమ్యూనిటీ సిపిఆర్ పై ఉచితంగా రెండు రోజుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. గత 26 ఏళ్లుగా వేలాదిమంది అలుమ్ని అసోసియేషన్ ద్వారా సిపిఆర్ గురించి ఉచిత శిక్షణ అందించామన్నారు. మన దేశంలో 92 శాతం ప్రజలు కార్డియాక్ ఆరెస్ట్ కారణంగా గుండెపోటుకు గురై మృతి చెందుతున్నారని అన్నారు. సిపిఆర్ చేసే విధానంపై అవగాహన ఉంటే ఇంట్లో గాని బయట గాని ఒకరి ప్రాణం కాపాడేందుకు దోహదపడుతుందని వారు అన్నారు. అందుకే ఈ రెండు రోజుల శిబిరంలో 5000 మందికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి బొమ్మల ఆధారంగా స్వయంగా సిపిఆర్ ఎలా చేయాలో నేర్పించి సర్టిఫికెట్లు కూడా అందిస్తామన్నారు. ఆసక్తి గల నగర పౌరులు ఎవరైనా వచ్చి ఉచితంగా సిపిఆర్ నేర్చుకోవచ్చని వారు తెలిపారు.

## షాబాద్ మండల అభివృద్ధికి గాను ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో అపర్ణ



**చేవెళ్ల, జనవరి.27.(సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం అభివృద్ధి అధికారి ఉత్తమ అవా ర్డుకు ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీద అవార్డు అందుకున్నారు. షాబాద్ మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు మండల అభివృద్ధి అధికారి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మునిసిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలన

● ఎస్సై విజయ్ కుమార్.● ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలి -ఎస్సై



**మద్దూరు మున్సిపల్, జనవరి,27(సమయం న్యూస్) :** మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణంలోని నామినేషన్ కేంద్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, మద్దూర్ తహశీల్దార్ మరియు మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలిసి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.మొత్తం 16 వార్డు లకు సంబంధించి నామినేషన్లు బుధవారం నుండి ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగిన పోలీస్ బలగాలను మోహరిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## చిట్లపల్లి గ్రామములో OMIF సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

● 153 మంది మహిళలకు ఉచిత పరీక్షలు-OMIF స్టేట్ టీం శంసన్,డాక్టర్ పృథ్వీరాజ్



**కొడంగల్ మండలం, జనవరి,27(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం చిట్ల పల్లి గ్రామం లో OMIF సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా గ్రామం లోని జోగిని మహిళలు, ఒంటరి మహిళలు దళిత మహిళలు, వారి యొక్క అనారోగ్య సమస్యల గురించి వచ్చి హెల్త్ చెక్ అప్ చేయించుకోవడం జరిగింది. దాదాపు153 మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం లో (OMIF) స్టేట్ టీం శాంసన్,డాక్టర్ పృథ్వీ రాజ్ మరియు జిల్లా కో ఆర్డినేటర్ నారాయణ,పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, మండల కో ఆర్డినేటర్ ఈశ్వప్ప, కృష్ణ హెల్త్ వర్కర్స్ పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్ వద్ద బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన: సిఐ శివ శంకర్




**నారాయణపేట, జనవరి,27(సమయం న్యూస్) :** బుధవారం నుండి ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని నారాయణపేట సీఐ శివశంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ నరసయ్య లు కలిసి పరిశీలించారు.నారాయణపేటలో మొత్తం 24 వార్డులకు ఎన్నికలు జరగనున్నగా నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మెయిన్ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు 03 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, నామినేషన్ వేసే వ్యక్తి వెంట ఇద్దరు వ్యక్తులకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని సిఐ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సీఐ సూచనలు చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

● అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం యాలాల ఎస్సై విఠల్ రెడ్డి



**యాలాల మండలం, జనవరి,27(సమయం న్యూస్) :** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై అన్నారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాలాపూర్ గ్రామంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ నెంబర్ 34 టి 2934 ట్రాలీ నెంబర్ ఏపీ 22 ఏజీ 3887 అక్రమంగా వెళ్తుండగా పట్టుకుని డ్రైవర్ కు అడగగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.ఎవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 27 :** డాక్టర్ ధనరాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి. సిద్దిపేట జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఎ హాల్లో జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌బి 3194 ×చీఖజ క్యాలెండర్ 2026 అత్యంత వైభవంగా సుమారు 200 మంది సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి శ్యాంసుందర్ విజయభాస్కర్ డిప్యూటీ డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వినోద్ బాబ్జి, జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్ రాష్ట్ర నాయకులు భూంపల్లి రాజు గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలపు నారాయణ ,ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ ,ప్రచార కార్యదర్శి ఎన్. సురేష్ కుమార్, గజ్వేల్ డివిజన్ మహిళ అధ్యక్షులు జి .మంగ డివిజన్ ఉపాధ్యక్షులు రవికుమార్ ,ముఖ్య సలహాదారు బి. శ్రీనివాస్ ,మహేందర్ ఫార్మసిస్ట్, వెంకటరమణ ఎంపీహెచ్వో ,శ్యామల, సరస్వతి, అరుణ, సుజాత, స్వరూప రాణి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్ వే కోసం శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎంఆర్ఆర్. ఎంపీ ఈటల



**మల్కాజ్‌గిరి సమయం న్యూస్ జనవరి 27 :** నేరెడిమేట్ లో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ వాళ్ళు నూతనంగా నిర్మించే ఆర్ యూ బి నిర్మాణానికి , సఫిల్ గూడా వద్ద నూతన సబ్ వే కోసం ఎంపీ ఈటల రాజేందర్ మరియు మల్కాజిగిరి ఎం మ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా నూర్ జర్ యూసిసి సభ్యులు , భరద్వాజ్ డీర్ యూ సీసీ సభ్యులు మరియు అనిత చావలి ఎంపీ , ఎం మ్మెల్యే గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ వినతి పత్రంలో మల్కాజగిరిలో అన్ని ఎక్స్‌ప్రెస్ ట్రైన్స్ నిలపాలని, గౌతమ్ నగర్ వద్ద నూతన ఆర్ యూ బి నిర్మించాలని, చర్లపల్లి నుండి మల్కాజగిరి మీదగా ఎమ్ ఎం టి ఎస్ రైళ్లు నడపాలని మరియు ఆనందబాగ్, లయోలా కాలేజీ , ఉప్పరగూడ వద్ద నూతన ఎం ఎం టి ఎస్ స్టేషన్స్ నిర్మాణానికి రైల్వే శాఖకు పంపిన ప్రతిపాదనలు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ, ఎంమ్మెల్యే మరియు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ లను కోరారు. ఈ సందర్భంగా నూర్ మరియు భరద్వాజ్ సికింద్రాబాద్ డి ఆర్ ఎం గోపాలకృష్ణన్ ను శాలువా మరియు మొమెంటోతో సత్కరించారు.

## నిరుద్యోగు యువతకు DEET ఒక ఉపయోగకరమైన డిజిటల్ ప్లాట్ ఫేమ్.

● మైనారిటీ సంక్షేమ అధికారి ఎం ఏ రషీద్



**నారాయణపేట,జనవరి 27,(సమయం న్యూస్) :** ఉపాధి కోసం వెతుకుతున్న నిరుద్యోగ యువతకు DEET ఒక ఉపయోగకరమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌రిజిస్ట్రేషన్ కోసం విద్యార్హతపై ఎటువంటి పరిమితి లేదనీ మైనారిటీ సంక్షేమ అధికారి ఎం ఏ రషీద్ రషీద్ తెలిపారు.నిరుద్యోగ విద్యార్థులను ఉపాధి అవకాశాలతో అనుసంధానించడానికి మరియు వివిధ ఆన్‌లైన్ కంపెనీలలో ఉపాధిని అందించే సంస్థలతో అనుసంధానించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఆధారిత మొబైల్ యాప్ 'డేట్ మొబైల్ యాప్' మరియు వెబ్ పోర్టల్ (డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ)ను ప్రారంభించిందని అన్నారు. తద్వారా తెలంగాణ నుండి నిరుద్యోగాన్ని తొలగించవచ్చు. ప్రభుత్వం ప్రారంభించిన ఈ డిజిటల్ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆమె నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా మైనారిటీస్ కు చెందిన నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. ఎంఏ రషీద్ ప్రాముఖ్యత ఇస్తూ, పేర్కొన్న మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవడానికి విద్యా అర్హతపై ఎటువంటి పరిమితి లేదని మరియు అన్ని రకాల విద్యా మరియు సాంకేతిక సామర్థ్యం ఉన్న అభ్యర్థులు ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా వారు కోరుకున్న వృత్తికి సంబంధించిన ఉపాధి అవకాశాలను కనుగొనవచ్చని అన్నారు. DEET రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తూ, ఆశావహ అభ్యర్థులు/NGOs/Agencies తమ మొబైల్ ఫోన్‌లలో Google Play Store నుండి DEET Telangana యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా తమను తాము ఉద్యోగార్థులుగా నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు.....

# మల్కాజ్‌గిరి అభివృద్ధిలో మరో కీలక అడుగు

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి సమయం న్యూస్ జనవరి 27 :** మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధిలో మరో చారిత్రక ఘట్టంగా, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో నేరెడ్‌మెట్ రైల్వే స్టేషన్ సమీపంలో రూ.74.47 కోట్ల వ్యయంతో లెవెల్ క్రాసింగ్ గేట్ బీపీ నెంబర్--8 (వాజ్‌పేయి నగర్) వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి, అలాగే రూ.12.81 కోట్లతో సఫిల్‌గూడ రైల్వే స్టేషన్ సమీపంలో పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు, సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

**పాల్గొన్న రైల్వే ఉన్నతాధికారులు:** డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ -- డిఆర్ఎం, సికింద్రాబాద్ డివిజన్ శ్రీ రామారావు -- ఏడిఆర్ఎం, హైదరాబాద్ డివిజన్ ,,శ్రీ ఎ. శ్రీధర్ -- సీపీఆర్వో, సౌత్ సెంట్రల్ రైల్వే ,,శ్రీ ఉదయ్‌నాథ్ -- డీజీఎం (జనరల్), సౌత్ సెంట్రల్ రైల్వే తదితరులు

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ప్రసంగ ముఖ్యాంశాలు:** ఎన్నికల హామీలో భాగంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్రబంధం నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టులు చేపట్టామని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఎన్నో సంవత్సరాల కల నేడు సాకారమవుతుండటంతో మల్కాజ్‌గిరి అంతటా పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.రైల్వే ఆర్ యు బి ప్రాజెక్టుల సాధన కోసం పలుమార్లు రైల్వే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన ఎన్.ఓ.సి.లు సాధించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయించామని చెప్పారు. నేడు పనులు ప్రారంభం కావడమే ఇందుకు నిదర్శనమన్నారు.రాబోయే మూడేళ్లలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలను శాశ్వతంగా తొలగిస్తామని తెలిపారు. మిగతా ఆర్ యు బి లకు కూడా త్వరలో శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇండ్లు, ఆస్తులకు నష్టం కలగకుండా సరైన అలైన్‌మెంట్‌తో పనులు చేపడతామని, ఇందుకు రైల్వే అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు.ఈ ఆర్ యు బి లు 100 శాతం రైల్వే బోర్డు నిధులతోనే నిర్మాణం అవుతున్నాయని, గతంలో రాష్ట్ర ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఉండేదని గుర్తు చేశారు.

**ఇతర అభివృద్ధి కార్యక్రమాలు:** ఆర్.కే.పురం ఆర్ ఓ బి రీ–అలైన్‌మెంట్‌కు సుమారు రూ.210 కోట్లతో ప్రతిపాదనగౌతమ్ నగర్ డివిజన్‌లో రూ.15 కోట్లతో 5 ఎం ఎల్ డి వాటర్ రిజర్వాయర్‌విద్యుత్ శాఖ ద్వారా రూ.46 కోట్లతో సబ్‌స్టేషన్లు, హై కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్లు మల్కాజ్‌గిరిలో రూ.42 కోట్లతో కోర్టు భవన నిర్మాణంరైల్వే భూములపై ఉన్న పురాతన దేవాలయాల రక్షణకు గట్టి పోరాటంజవహర్ నవోదయ విద్యాలయం, క్రీడా మైదానాల కోసం రైల్వే ఖాళీ స్థలాల కేటాయింపు డిమాండ్‌మెట్రో రైలు ఫేజ్--2: ప్యారడైజ్--మెడ్చల్, జేబీఎస్--షామీర్పేట్ మార్గాలకు నిధుల మంజూరు కోరడంప్రధానమంత్రి శ్రీస్కూల్స్,రుసా ఫండ్స్ ద్వారా విద్యా సంస్థల అభివృద్ధిప్రధానమంత్రి ఆవాస్ యోజన, విశ్వకర్మ పథకం లబ్ధిదారుల మంజూరుపై విజ్ఞప్తిరైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటిస్తూ సహకరించినందుకు ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, ఆకుల నర్సింగ్ రావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

-- పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి

-- నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి

-- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జనవరి27( సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తాహాసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు.నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ,జిల్లా లో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని,తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు. ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు.



## పార్కు లలో గ్రీనరీ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

హార్టికల్చర్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం.

**వరంగల్ జనవరి27( సమయం న్యూస్) :** పార్కులలో గ్రీనరీ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలోని గ్రాండ్ ఎంట్రెన్స్ (ముఖ ద్వారాలు) ప్రాంతాలలో గ్రీనరీ ఏర్పాటు తో పాటు సమర్థవంతం గా నిరంతరం పచ్చదనం ఉట్టిపడేలా నిర్వహణ కొనసాగాలని, రాబోవు వన మహోత్సవాన్ని దృష్టి లో ఉంచుకొని అందుకు అనుగుణం గా నర్సరీల్లో మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందని ఇందుకోసం బల్దియా నిర్వహిస్తున్న నర్సరీల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిశీలన జరిపి అందుకు అనుగుణం గా మొక్కలు పెంచేలా చూస్తామని,నగరం లో పార్కులను అభివృద్ధి చేయడానికి డబ్ల్యు ఆర్ ఐ వారు అభివృద్ధి చేసి అందజేసిన డిజైన్ల కు అనుగుణం గా వరంగల్ పరిధి లోని సుందరయ్య నగర్ తో పాటు క్రిస్టియన్ కాలనీ ప్రాంతాల్లో గల పార్కు లలో పాటు హన్మకొండ పరిధి లోని బాల సముద్రం లో గల చిల్డ్రన్స్ పార్క్ లో ఇంజనీరింగ్ సంబంధిత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కావున ఇదే క్రమం లో అట్టి పార్క్ యందు గ్రీనరీ కోణం లో అందుకు అనుగుణం గా ఇంజినీరింగ్ అధికారుల సహకారం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే పాక్‌కు చుక్కలే

## ఐసీసీ సీరియస్ వార్నింగ్.. దిగిరాక తప్పని పరిస్థితి

## బహిష్కరిస్తే అంతర్జాతీయ నిషేధం తప్పదు

- పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీతో పాక్ ప్రధాని భేటీ
- శుక్రవారం లేదా సోమవారం తుది నిర్ణయం
- బంగ్లా స్థానంలో స్కాట్లాండ్ ఎంట్రీ

**లాహోర్, జనవరి 27:** టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతున్నా.. దాయాది దేశానికి మరో దారి లేదని స్పష్టమవుతోంది. బంగ్లాదేశ్ కు మద్దతుగా టోర్నీని లేదా భారత్‌తో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాక్ ప్రగల్భాలు పలికినా.. ఆ సాహసం చేసే పరిస్థితి లేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ విషయంపై పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సోమవారం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సమావేశమయ్యారు. బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ తీరును ప్రధానికి వివరించారు. అన్ని అవకాశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ప్రధాని ఆదేశించారు. దీంతో శుక్రవారం లేదా వచ్చే సోమవారం నాటికి పాక్ తమ తుది నిర్ణయాన్ని ప్రకటించనుంది. వాస్తవానికి ఫిబ్రవరి 15న భారత్‌తో జరిగే మ్యాచ్‌ను లేదా మొత్తం టోర్నీని బహిష్కరించాలని పాక్ భావించింది. కానీ ఇలా చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అంతర్జాతీయ టోర్నీల నుంచి సస్పెన్షన్, ఆసియా కప్‌లో పాల్గొనే హక్కును రద్దు చేయడం, పాక్ సూపర్ లీగ్ ఆటగాళ్లకు విదేశీ లీగ్‌ల ఎన్‌వోసీలు నిలిపివేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశముంది. దీంతో పాక్ వెనక్కి తగ్గే ఛాన్స్ ఉంది. ఒకవేళ పాక్ మొండిగా తప్పుకుంటే.. తిరిగి బంగ్లాదేశ్ ను పిలిచి శ్రీలంకలో మ్యాచ్ లు ఆడించే యోచనలో ఐసీసీ ఉంది.

### స్కాట్లాండ్ జట్టు ప్రకటన..

మరోవైపు ఈ మెగా టోర్నీ నుంచి బంగ్లాదేశ్ వైదొలగడంతో ఆ స్థానంలో స్కాట్లాండ్ ఆడనుంది. రిచీ బెరింగ్టన్ కెప్టెన్‌గా 15 మంది సభ్యుల జట్టును స్కాట్లాండ్ ప్రకటించింది. గ్రూప్-సిలో ఉన్న స్కాట్లాండ్ ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్, 17న నేపాల్‌తో తలపడనుంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ప్రపంచకప్ జరగనుంది.





# వైభవ్ విధ్వంసం

## 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

## జింబాబ్వే బౌలర్లకు చుక్కలు

## అండర్-19 వరల్డ్ కప్ లో రికార్డు

## భారత్ భారీ స్కోరు.. విహాన్, అభిజ్ఞాన్ జోరు

**బులవాయో, జనవరి 27 :** భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అండర్-19 ప్రపంచ కప్ 2026 సూపర్ సిక్స్ లో భాగంగా జింబాబ్వేతో జరుగుతున్న మ్యాచ్ లో వీరవిహారం చేశాడు. కేవలం 24 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసి సంచలనం సృష్టించాడు. వైభవ్ ధాటికి జింబాబ్వే బౌలర్లు బెంబేలెత్తిపోయారు.

### రికార్డుల మోత..

ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌లో వైభవ్ 4 సిక్సర్లు, 4 ఫోర్లు బాదాడు. అండర్-19 ప్రపంచ కప్ చరిత్రలో ఇది మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా, ఈ టోర్నీలో ఉమ్మడి రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీగా రికార్డుకెక్కింది. జపాన్ ఆటగాడు విల్ మలాజుక్ (23 బంతులు) మొదటి స్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌పై 72 పరుగులు చేసిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో వైభవ్ కు ఇది రెండో అర్ధ సెంచరీ. 41.50 సగటుతో 166 పరుగులు చేసి భారత్ తరపున టాప్ స్కోరర్ గా నిలిచాడు.

### ఒకే ఓవర్లో రెండు వికెట్లు..

బులవాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే బౌలింగ్ ఎంచుకుంది. జోరుమీదున్న వైభవ్ (30 బంతుల్లో 52), ఆయుష్ మాత్రే (19 బంతుల్లో 21) ఒకే ఓవర్లో పెవిలియన్ చేరారు. వీరిద్దరినీ అవుట్ చేసి జింబాబ్వే బౌలర్లు ఊపిరి పీల్చుకున్నారు.

### దంచికొట్టిన విహాన్, కుందు..

వైభవ్ అవుటైన తర్వాత విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు ఇన్నింగ్స్ ను నడిపించారు. విహాన్ 71 పరుగులతో అజేయంగా నిలవగా, అభిజ్ఞాన్ కుందు 61 పరుగులు చేశాడు. వేదాంత్ త్రివేది 15, ఆరోన్ జార్జ్ 23 పరుగులు చేశారు. దీంతో 40 ఓవర్లు ముగిసేసరికి భారత్ 6 వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేసింది. ప్రస్తుతం విహాన్ తో పాటు అంబ్రిష్ (6) క్రీజులో ఉన్నారు.









# మూడు జట్లతోనే టీమిండియాకు ముప్పు!

## వరల్డ్ కప్ వేటలో అసలైన సవాల్

## సొంతగడ్డ సెంటిమెంట్ పై ఆందోళన.. ఆసీస్, ఇంగ్లండ్, సఫారీలతోనే ముప్పు

## సూపర్-8లో ఎదురుకానున్న గట్టి పోటీ

**ముంబై, జనవరి 27:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026కు టీమిండియా సర్వసన్నద్ధమైంది. ప్రస్తుతం న్యూజిలాండ్ తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్ ను మరో రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే కైవసం చేసుకుని జోరుమీదుంది. ముఖ్యంగా గౌహతి వేదికగా జరిగిన మూడో టీ20లో 154 పరుగుల లక్ష్యాన్ని కేవలం 10 ఓవర్లలోనే ఛేదించి ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. భారత విధ్వంసకర బ్యాటింగ్, పదునైన బౌలింగ్ చూసి మాజీ క్రికెటర్లు గవాస్కర్, సైమన్ డౌల్ సైతం టీమిండియాకు టీమిండియానే పోటీ అని వ్యాఖ్యానించారు. అయితే ఈ మెగా టోర్నీలో రోహిత్ సేనకు మూడు జట్ల నుంచి ముప్పు పొంచి ఉంది.

### సెంటిమెంట్ కలవరం..

టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆతిథ్య జట్టు ఎప్పుడూ టైటిల్ గెలవలేదు. ఈ రికార్డు ఇప్పుడు భారత్ ను కలవరపెడుతోంది. లీగ్ దశలో నమీబియా, నెదర్లాండ్స్, అమెరికా,



పాకిస్థాన్ వంటి జట్లు ఉండటంతో టీమిండియా సూపర్-8కు సులభంగానే అర్హత సాధిస్తుంది. కానీ అసలైన పరీక్ష అక్కడే మొదలుకానుంది.

### ఆసీస్ తో జాగ్రత్త..

సూపర్-8లో టీమిండియాకు ఆస్ట్రేలియా నుంచి గట్టి పోటీ తప్పదు. ఐసీసీ టోర్నీల్లో ఆసీస్ ను తక్కువ అంచనా వేయలేం. ఆడమ్ జంపా వంటి నాణ్యమైన స్పిన్నర్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ వంటి హిట్టర్లతో ఆ జట్టు బలంగా ఉంది. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ లో భారత్ ను ఓడించిన ఆత్మవిశ్వాసం వారికి ఉంది. ఐపీఎల్ అనుభవంతో భారత పిచ్ లపై వారికి మంచి పట్టుంది.

### ఇంగ్లండ్ దూకుడు..

పొట్టి ఫార్మాట్ లో భారత్ లాగే దూకుడుగా ఆడే జట్టు ఇంగ్లండ్. హ్యారీ బ్రూక్ కెప్టెన్సీలోని ఈ జట్టులో జోస్ బట్లర్, లియామ్ లివింగ్ స్టోన్ వంటి విధ్వంసకర వీరులు ఉన్నారు. ఎంతటి లక్ష్యాన్నైనా ఛేదించగల సత్తా వారికి ఉంది. స్పిన్నర్లతో పాటు భారత పిచ్ లపై అవగాహన ఉండటం వారికి కలిసొచ్చే అంశం.

### సఫారీలతో సవాల్..

గత టీ20 ప్రపంచకప్ రన్నరప్ సౌతాఫ్రికాతో కూడా భారత్ కు ముప్పు ఉంది. మార్క్రమ్ నాయకత్వంలోని సఫారీ జట్టులో డికాక్, మిల్లర్, స్టబ్స్, బ్రెవిస్ వంటి హిట్టర్లు, జాన్సెన్, బాష్ వంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. రబడా, నోర్జ్, ఎంగిడి వంటి పేసర్లు, కేశవ్ మహారాజ్ వంటి స్పిన్నర్లతో బౌలింగ్ విభాగం పటిష్టంగా ఉంది. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఈ మూడు జట్లు టీమిండియా కలలను భగ్నం చేసే ప్రమాదం ఉంది.

# గుజరాత్ జయకేతనం

## ఢిల్లీ క్యాపిటల్స్ పై 3 పరుగుల తేడాతో గెలుపు



- కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన బెత్ మూనీ
- బౌలింగ్ లో మెరిసిన సోఫీ డివైన్, రాజేశ్వరి
- వృథాగా పోయిన నికీ ప్రసాద్ పోరాటం

**వడోదర, జనవరి 27:** ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) లో మంగళవారం అత్యంత ఆసక్తికర పోరు జరిగింది. చివరి బంతి వరకు నువ్వా-నేనా అన్నట్లు సాగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ జట్టు విజయం సాధించింది. వడోదర అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ఈ మ్యాచ్ లో గుజరాత్ 3 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొంది ఊపిరి పీల్చుకుంది.

### మూనీ అర్ధ శతకం..

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ కు దిగిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. కెప్టెన్ బెత్ మూనీ (46 బంతుల్లో 58) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టుకు గట్టి పునాది వేసింది. అనుష్క బ్రిజ్ మోహన్ శర్మ (25 బంతుల్లో 39) దూకుడుగా ఆడగా, చివర్లో తనుజా కన్వర్ (11 బంతుల్లో 21) మెరుపులు మెరిపించడంతో గుజరాత్ భారీ స్కోరు సాధించగలిగింది. ఢిల్లీ బౌలర్లలో నల్లపురెడ్డి చరణి 4 వికెట్లు తీసి ప్రత్యర్థిని కట్టడి చేసే ప్రయత్నం చేసింది. చినెల్లే హెన్రీ 2 వికెట్లు, మిన్ను మణి ఒక వికెట్ తీశారు.

### బోల్తా కొట్టించిన సోఫీ..

175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ చివరి వరకు పోరాడినా విజయం దక్కలేదు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 171 పరుగులు మాత్రమే చేసి, విజయానికి 3 పరుగుల దూరంలో నిలిచిపోయింది. నికీ ప్రసాద్ (24 బంతుల్లో 47) సిక్సర్లతో విరుచుకుపడినా జట్టును గెలిపించలేకపోయింది. స్నేహ్ రాణా (15 బంతుల్లో 29), లారా వోల్వార్డ్ (23 బంతుల్లో 24) రాణించినా కీలక సమయాల్లో వికెట్లు కోల్పోవడం ఢిల్లీకి శాపంగా మారింది. గుజరాత్ బౌలర్ సోఫీ డివైన్ 4 వికెట్లు తీసి ఢిల్లీ నడ్డి విరిచింది. రాజేశ్వరి గైక్వాడ్ 3 వికెట్లు, ఆష్లే గార్డనర్ ఒక వికెట్ తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు.

# క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ నిజం

## చిరంజీవి వ్యాఖ్యలతో విభేదించిన సింగర్ చిన్మయి

**ఇండస్ట్రీలో 'కమిట్‌మెంట్'కు అర్థం వేరు - అవకాశం కావాలంటే లొంగిపోవాల్సిందే - ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు**





**హైదరాబాద్, జనవరి 28:** చిత్ర పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ లేదంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలతో ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద విభేదించారు. ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ముమ్మాటికీ ఉందని, అది లేకుండా సినీ పరిశ్రమ లేదని సోషల్ మీడియా వేదికగా ఖరాఖండిగా చెప్పారు. సినిమాలో అవకాశం కావాలంటే లొంగిపోవాల్సిందేనని, ఇది చేదు నిజమని పేర్కొంటూ 'ఎక్స్' (ట్విట్టర్) లో సుదీర్ఘ పోస్టు పెట్టారు.

### అర్థం మార్చేశారు..

సినీ పరిశ్రమలో నిబద్ధత (కమిట్‌మెంట్) అనే పదానికి పూర్తి భిన్నమైన అర్థం ఉందని చిన్మయి ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా కమిట్‌మెంట్ అంటే వృత్తిపరమైన నిబద్ధత అని అర్థమని, కానీ ఇండస్ట్రీలో మాత్రం కొందరు పురుషులు ఈ పదాన్ని అడ్డం పెట్టుకుని మహిళల నుంచి లైంగిక వాంఛలు తీర్చుకోవాలని చూస్తారని మండిపడ్డారు. కమిట్‌మెంట్ ఇవ్వకపోతే కొత్తవారికి అవకాశాలు రావడం లేదని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు నేటికీ వేదికలపై స్పీచ్ లు ఇస్తూనే ఉన్నారని పరోక్షంగా చురకలు అంటించారు.

### చేదు అనుభవాలు..

గతంలో ఓ ప్రముఖ సింగర్ ఇక్కడి చేదు అనుభవాలకు భయపడి ఇండస్ట్రీనే వదిలి వెళ్లిపోయారని గుర్తుచేశారు. తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానని, తన తల్లి సమక్షంలోనే ఎంతో నమ్మిన ఒక పెద్దమనిషి తనతో తప్పుగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆయన లెజెండ్.. కానీ..

చిరంజీవి ఒక లెజెండ్ అని, ఆయన తరంలో నటీనటులు పరస్పరం గౌరవించుకునేవారని చిన్మయి అభిప్రాయపడ్డారు. ఇటీవల 'మన శంకరవరప్రసాద్' సక్సెస్ మీట్ లో చిరంజీవి మాట్లాడుతూ.. 'మనం నిక్కచ్చిగా ఉంటే ఎవరూ అవకాశం తీసుకోరని, క్యాస్టింగ్ కౌచ్ ఉండద'ని చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. కేవలం మన ప్రవర్తన బాగుంటే సరిపోదని, ఇక్కడ పరిస్థితులు వేరని తేల్చిచెప్పారు.




# 'జననాయగన్'కు మళ్లీ కష్టాలు

## సింగిల్ బెంచ్ తీర్పును కొట్టేసిన హైకోర్టు

## మరోసారి విచారణ జరపాలని ఆదేశం

- సెన్సార్ బోర్డు వాదనలు వినాల్సిందే
- విడుదల మరింత ఆలస్యమయ్యే ఛాన్స్

**చెన్నై, జనవరి 28:** విజయ్ కథానాయకుడిగా హెచ్ వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రానికి మరోసారి చుక్కెదురైంది. ఈ సినిమాకు 'యు/ఏ' సర్టిఫికెట్ ఇవ్వాలంటూ గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును మద్రాసు హైకోర్టు మంగళవారం పక్కనపెట్టింది. ఈ వ్యవహారంపై మరోసారి విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని తిరిగి సింగిల్ బెంచ్ ను ఆదేశించింది.

సెన్సార్ బోర్డుకు తమ వాదనలు వినిపించేందుకు తగిన న్యాయపరమైన అవకాశాలు కల్పించాలని మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ సూచించింది. సినిమాను రివైజింగ్ కమిటీకి పంపిన నిర్ణయం సరైనదా, కాదా అనే అంశాన్ని సింగిల్ జడ్జి స్వేచ్ఛగా పరిశీలించి నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆదేశాలు జారీ చేసే అధికారం సింగిల్ బెంచ్ కు ఉందని స్పష్టం చేసింది. జనవరి 9న సినిమాకు 'యు/ఏ' సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ బెంచ్ ఆదేశించగా, దాన్ని సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ డివిజన్ బెంచ్ ను ఆశ్రయించింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టుకు వెళ్లగా, జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం తిరిగి మద్రాసు హైకోర్టుకే వెళ్లాలని సూచించింది. జనవరి 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా వెలువరించిన తీర్పుతో సినిమా విడుదల మరింత ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు పండగ వార్త

**మే నెలలో 'దేవర-2' షూటింగ్ షురూ**

## క్లారిటీ ఇచ్చిన నిర్మాత సుధాకర్

## వచ్చే ఏడాది విడుదల చేసేలా ప్లాన్

## మొదటి భాగం కంటే పవర్‌ఫుల్‌గా సీక్వెల్






**హైదరాబాద్, జనవరి 28:** జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు నిర్మాత సుధాకర్ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ 'దేవర'కు సీక్వెల్ పనులు ఈ ఏడాది మే నెలలో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. 2024లో విడుదలైన మొదటి భాగం మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే.

### పుకార్లకు చెక్..

సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆ తర్వాత ఎటువంటి సమాచారం లేకపోవడంతో సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత సుధాకర్ దీనిపై స్పష్టత ఇచ్చారు. మేలో షూటింగ్ మొదలుపెట్టి, వచ్చే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దీంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### పార్ట్-1లో చూసింది 10 శాతమే..

మొదటి భాగం కంటే రెండో భాగం చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని దర్శకుడు కొరటాల శివ గతంలోనే వెల్లడించారు. పార్ట్-1లో చూసింది కేవలం 10 శాతం మాత్రమేనని, రెండో భాగంలో 100 శాతం యాక్షన్, ఎమోషన్ చూస్తారని అంచనాలు పెంచారు. ప్రతి పాత్రలో ఊహించని ట్విస్టులు ఉంటాయని చిత్ర బృందం చెబుతోంది. ప్రపంచం ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఈ సినిమా ఉంటుందని గతంలో నిర్మాణ సంస్థ పేర్కొంది.



# 'ఉస్తాద్' డబ్బింగ్ షురూ

**మార్చి 26న రిలీజ్ కు ప్లాన్?.. చెర్రీ స్థానంలో బాబాయ్ ఎంట్రీ**

హైదరాబాద్, జనవరి 28: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్ లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' డబ్బింగ్ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ చిత్ర బృందం సోషల్ మీడియాలో ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. గబ్బర్ సింగ్ తర్వాత దేవిశ్రీ ప్రసాద్ సంగీతంతో ఈ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.ఈ సినిమాను మార్చి 26న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వాస్తవానికి ఆ తేదీన రామ్ చరణ్ సినిమా 'పెద్ది' రావాల్సి ఉండగా.. అది వాయిదా పడటంతో ఆ స్లాట్ ను 'ఉస్తాద్' భర్తీ చేయనున్నాడని టాక్. శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. 'ఈసారి పర్ఫార్మెన్స్ బద్దలైపోద్ది' అంటూ పవన్ చెప్పే డైలాగులు హైలైట్ కానున్నాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవనాలు

- బీసీల రక్షణ చట్టం అమలుతోనే బీసీలకు భద్రత, న్యాయం
- ఆదరణ-3 పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై కసరత్తు
- డీఎస్సీ అభ్యర్థుల కోసం జిల్లాల వారీగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు
- బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత

**అమరావతి, జనవరి 27 :** బీసీల రక్షణ చట్టంతోనే బీసీలకు భద్రత, ఆత్మరక్షణ సాధ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత అన్నారు. స్థానిక గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో బీసీ కార్పొరేషన్ చైర్మన్ల తో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ.. బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో భేటీలో మంత్రి స్పష్టం చేశారు. బీసీల రక్షణ చట్టం అమలుపై చర్చించడంతోపాటు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు అండగా నిలవడం, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆదరణ 1, 2‘ పథకాల తరహాలోనే, ఇప్పుడు ‘ఆదరణ-3‘ ను ఏ విధంగా సమర్థవంతంగా అమలు చేయాలనే అంశంపై 39 మంది కార్పొరేషన్ చైర్మన్లతో చర్చించామన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ల కల్పనపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ భవన్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద బీసీలకు 20,000 రూపాయల అదనపు సబ్సిడీ అందించడ జరుగుతుందన్నారు. ప్రతి బీసీ బిడ్డను ఎంట్రప్రెన్యూర్ (వత్తీవజూతీవఅవబతీ) గా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రతి జిల్లాలో కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, ఇప్పటికే 300 మంది విద్యార్థులు దీని ద్వారా ఎంపిక కావడం విశేషమన్నారు. ‘లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ‘ ద్వారా బీసీ విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో అత్యుత్తమ శిక్షణ సివిల్స్ లో అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీల ప్రభుత్వం“ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి సవిత పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ అనంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం..

- పడగొట్టినవి నిలబెడదాం
- 10 జిల్లాల్లో 20కు పైగా ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు
- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యంగా ప్రణాళికలు
- గ్రామీణ రహదారుల నెట్ వర్క్, లాజిస్టిక్స్ అభివృద్ధిపై దృష్టి
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జనవరి 27:** గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం కుడి కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం-వంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## అతిపెద్ద ఉద్యాన క్లస్టర్‌గా రాయలసీమ

ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు సీఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్ గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని.. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం డెవలప్ అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అధ్వాన పాలన

మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**డోన రూరల్, జనవరి 27:** రాష్ట్రంలో అధ్వాన పాలన నడుస్తోందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం డోన పట్టణం సమీపం లోని వెంకటాపురం రోడ్డులో ఉన్న ప్రైవేటు ఫంక్షన హాలులో వైసీపీ నియోజకవర్గ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితోపా టు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈసంద ర్భంగా మాజీ మంత్రి బుగ్గన మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి మెడికల్ కాలేజీలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం వాటి ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

# సాధారణ పార్టీ నేతలా చంద్రబాబు

## శిక్షణా తరగతులకు అందిరతో పాటు హాజరు

**అమరావతి, జనవరి 27:** టిడిపి కార్యాలయంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. శిక్షణా తరగతులకు హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు అందరితో పాటు పాఠాలు విన్నారు. సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ తరగతుల్లో కూర్చొని పాఠాలు విన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత.. నేతల మధ్య కూర్చొని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. నాయుకులు చెప్పేది శ్రద్ధగా విని.. వర్క్ షాప్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇవాళ ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేష్.... ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్‌నకు కు హాజరయ్యారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ భావజాలం, క్యాడర్ మేనేజ్‌మెంట్, కార్యకర్తలు ప్రాధాన్యం వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొన్నారు.





# పేర్నినాని అనుచిత వ్యాఖ్యలు

## చంద్రబాబు, పవన్ ను తిట్టినందుకు కేసు నమోదు

**విజయవాడ,జనవరి27 :** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఇనగుదురుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నానిపై 196(1), 353(2), 351(2), 352 ఃఔఃూ సెక్షన్ల కింద కేసు పెట్టారు. రెండు రోజుల క్రితం ఏలూరు జిల్లా చాట్రాయిలో జరిగిన వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పేర్ని నాని రెచ్చిపోయి మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మండిపడిన టీడీపీ శ్రేణులు.. మచిలీపట్నంలోని ఇనగుదురుపేట పీఎస్‌లో నానిపై ఫిర్యాదు చేశారు. ఈ కంప్లైంట్ ఆధారంగా పేర్ని నానిపై కేసు నమోదు చేశారు.

# మార్చి నాటికి ఆర్‌డిఎస్ఎస్ పూర్తి చేయండి

## నెల్లూరులో విద్యుత్ అభివృద్ధి పనులపై సమీక్షించిన ఇంధన శాఖ మంత్రి ఉ

**నెల్లూరు: జనవరి27:** రాష్ట్ర ఇంధన శాఖ గౌరవ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు నెల్లూరు జిల్లాలో కొనసాగుతున్న విద్యుత్ అభివృద్ధి పనుల పురోగతిని మంగళవారం నెల్లూరులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పరిశీలించారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్ మరియు రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (=ఋూ) పనులను క్షేత్ర స్థాయిలో వేగవంతం చేసి, మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి, ఎలాంటి ఆలస్యం లేకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే బాధ్యతను అధికారులు స్వయంగా తీసుకోవాలని మంత్రి సూచించారు. వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని కఠిన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్ పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక విద్యుత్ ఉత్పత్తి, సరఫరా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్‌ను అందుబాటు ధరల్లో అందిస్తే రాష్ట్రానికి పరిశ్రమలు ఆకర్షితమై యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. విద్యుత్ శాఖ సేవలపై శాతం 100 ప్రజాసంతృప్తి సాధించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

## అనుమతి లేకుండానే నిర్మాణ పనులు

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**కాకినాడ, జనవరి 27:** పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎప్టియు, పిడిఎస్యు , పి ఓ డబ్ల్యు లా ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... జిందాల్ పవర్ ప్లాట్ కు సంబంధించిన యాజమాన్యం తన ఆర్థిక రాజకీయ అండదండలతో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, పంచాయతీ తీర్మానం చేయకుండా దౌర్జన్యంగా పవర్ ప్లాంట్ నిర్మించడం అన్యాయమన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల వాతావరణ కలుషితమై ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలవుతారన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే సతీష్, పిఓడబ్ల్యు నాయకులు శిరీష, రైతు కూలీ సంఘం నాయకులు కే రామలింగేశ్వర రావు, వీరబాబు, నాగరాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి భరత్ కబ్జాలో 54 ఎకరాలు

## స్వాధీనం చేసుకోవాలంటూ సిపిం ధర్నా

**విశాఖపట్టణం, జనవరి 27:** ప్రభుత్వ భూమి 54 ఎకరాలను కబ్జా చేసిన విశాఖపట్నం ఎంపి భరత్ పై చర్యలు తీసుకోవాలంటూ గీతం మెడికల్ కాలేజీ ఎదుట మంగళవారం సిపిఎం నిరసన చేపట్టింది. అతడిని వెంటనే అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ భూముల్లో పేదులు, బడుగు బలహీన వర్గాలకు ఇళ్లు నిర్మించాలని కోరారు. జీవీఎంసీ లో ఈ భూముల పై కౌన్సిల్ అమోదానికి పెట్టిన భరత్ పైన రెవెన్యూ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 30 న జీవీఎంసీ కౌన్సిల్ లో అజెండా పెట్టడాన్ని సిపిఎం నేతలు వ్యతిరేకించారు. ఎంపి భరత్ ఆక్రమించిన భూములను తక్షణమే పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కేంద్ర కమిటీ సభ్యులు కే.లోకనాథం, సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఆర్ కే ఎస్ వి కుమార్, డా.బి.గంగారావు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.